పాయకరావుపేటలో స్వచ్ఛతా హి సేవ

విశాలాంధ్ర - పాయకరావుపేట: స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా పాయకరావుపేటలో అధికారులు పారిశుద్ధ్య పనులు చేపట్టారు. గ్రామంలో పలు వీధులు తిరుగుతూ రోడ్లు ఊడ్చారు. కాలువల్లో మురికి తొలగించారు. అంతకుముందు పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు పెదిరెడ్డి చిట్టిబాబు, గారా ప్రసాద్, జగతా శ్రీను, నర్సీపట్నం డి.ఎల్. పి.ఓ. మూర్తి, ఎంపీడీవో జయప్రకాశ్ రావ్, ఈఓపిఆర్డి సిహెచ్. చంద్రశేఖర్, డిటి రాజేంద్రప్రసాద్, ఇంచార్జ్ పంచాయతీ కార్యదర్శి రవికుమార్ వర్మ, పలువురు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా దీక్షలు

విశాలాంధ్ర - అనకాపల్లి: విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలని సెయిల్‌లో విలీనం చేయాలని డిమాండ్ చేస్తూ నెహ్రూ చౌక్ జంక్షన్‌లో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దీక్షలు చేశారు. ఈ దీక్షలను ఏఐటీయూసీ జిల్లా నాయకులు బాలేపల్లి వెంకటరమణ, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.కోటేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదంతో 32 మంది ప్రాణ త్యాగాలతో నిర్మించుకున్న స్టీల్ ప్లాంట్‌ను నేడు మోడీ ప్రభుత్వం దశలవారీగా ప్రైవేట్ పరం చేయడంతోపాటు మూసివేయడం లేదా, పెట్టుబడిదారులకు కట్టబెట్టడం అనే వైఖరితో ఉండడం అత్యంత దుర్మార్గం అని అన్నారు. ఇప్పటికే రెండు బ్లాస్ట్ ఫర్నేస్‌లు ఉత్పత్తి నిలిపివేయడం పరోక్షంగా స్టీల్ ప్లాంట్‌ని దెబ్బతీయాలనే కుట్రతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నాలు చేయటం అన్యాయం అన్నారు. ఒక వైపు కాంట్రాక్టు ఉద్యోగులను 4200 మందిని తొలగించాలని, పర్మినెంట్ కార్మికులను ఇతర ప్లాంట్లకు బదిలీ చేయాలని ఉత్తర్వులు ఇస్తూ ఉద్యోగులను తీవ్ర ఆందోళనలకు గురిచేస్తుంది అన్నారు. విశాఖ ఉక్కు ఆస్తులను అప్పనంగా కొట్టేయాలని కేంద్ర బిజెపి, రాష్ట్ర టీడీపీ కూటమి ప్రభుత్వాలు పన్నాగం పడుతున్నాయని అన్నారు. ఇప్పటికైనా టీడీపీ కూటమి స్టీల్ ప్లాంట్ రక్షణ కోసం చిత్తశుద్ధితో కృషి చేయాలని అన్నారు. ఈ రోజు దీక్షలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు, స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ పోరాట వేదిక జిల్లా కన్వీనర్ రుత్తల శంకర్రావు, కో కన్వీనర్ రాజాన దొరబాబు, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ, కోశాధికారి వీవీ శ్రీనివాసరావు, జిల్లా కమిటీ సభ్యులు ఆర్.దేముడు, నాగిరెడ్డి సత్యనారాయణ, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు పి.సత్యనారాయణ, నాయకులు ఏసుదాసు, అప్పలరాజు, కోన లక్ష్మణ, వియ్యపు రాజు, ఐఎఫ్‌టీయూ నాయకులు రాంబాబు, తదితరులు పాల్గొన్నారు. ఈ దీక్షలకు ఐద్వా జిల్లా అధ్యక్షులు వి.మాణిక్యం, మహిళా సంఘ్య నాయకులు పరమేశ్వరి, సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు బాలు గాడి, లాయర్ సురేష్‌లు మద్దతు తెలిపారు.

ప్రభుత్వ రంగ పరిశ్రమలను పరిరక్షించాలి

ఆంధ్ర రాష్ట్రాన్ని కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలి
సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి మాకిరెడ్డి రామునాయుడు

విశాలాంధ్ర - గొలుగొండ: మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని సీపీఐ మండల సమితి ఆధ్వర్యంలో గాంధీజీ విగ్రహానికి నల్ల బ్యాడ్జీలతో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి మాకిరెడ్డి రాము నాయుడు మాట్లాడుతూ అహింసావాది, జాతిపిత, స్వాతంత్ర్య సమరయోధులు గాంధీ జయంతి సందర్భంగా విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలని, లేబర్ బిల్ కోడ్ రద్దు చేయాలని, ఆంధ్ర రైతాంగాన్ని కాపాడాలని, గత ప్రభుత్వం కన్నా మంచి ప్రభుత్వమని ప్రజల దగ్గర అనిపించుకోవాలన్నారు. ముఖ్యంగా పెరిగిన నిత్యావసర ధరలు, కురుస్తున్న వర్షాలు కారణంగా నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం, వరదల్లో నష్టపోయిన పేద ప్రజలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని అన్నారు. తుఫాను ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా చాలా నష్టం వాటిల్లిందని ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన హామీ చట్టాలు మంజూరు చేయాలన్నారు. అలాగే ఎన్నో ఆశలు పెట్టుకున్న నిరుపేదలు అర్హులైన వారికి రేషన్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే నిరుపేదల ఇల్లు కట్టుకోవడానికి అనేక ఇబ్బందులు పడుతున్నారని భవన నిర్మాణ కార్మికులంతా రోజు కూలి లేని పరిస్థితి ఏర్పడిందన్నారు. తక్షణమే ఇసుక విడుదల చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి మేక భాస్కరరావు, జి.రాధాకృష్ణ, గిరిజన సమైక్య నాయకులు కూడా

దొరబాబు, బాబులు, సత్యనారాయణ, రాంబాబు, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ కార్మికులు సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - చోడవరం: అనకాపల్లి జిల్లాలో గల ప్రభుత్వాసుపత్రుల్లో పనిచేస్తున్న శానిటేషన్, సెక్యూరిటీ, పెస్ట్ కంట్రోల్, సూపర్ వైజర్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ ఏ.ఐ.టీ.యూ.సీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోన లక్ష్మణ డిమాండ్ చేశారు. స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రం వద్ద బుధవారం కార్మికులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా కోన లక్ష్మణ మాట్లాడుతూ కార్మికులు 32వ రోజు నల్ల బ్యాడ్జి ధరించి నిరసన తెలుపుతున్నా అధికారులు నిమ్మకు నిరెత్తినట్లు వ్యవరించడం తగదన్నారు. కార్మికులకు బకాయి వద్ద జీతాలు సకాలంలో చెల్లించక పోవడంతో దుర్భర పరిస్థితుల్లో వైద్య విభాగ ఒప్పంద కార్మికులు, వారి కుటుంబాలు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణం ప్రభుత్వం స్పందించి ఒప్పంద కార్మికులకు సంబంధించి గుత్తేదారు వ్యవస్థను రద్దు చేసి, పురపాలక కార్మికుల తరహాలో ఆప్కాస్లో కలపాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ముచ్చు కోటేశ్వరరావు, నూకరత్నం, సుశీల, మంగ, లక్ష్మి, కుమారి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఇద్దరు ఎంపిక

విశాలాంధ్ర - ఎలమంచిలి: రాష్ట్రస్థాయి అండర్ 17 స్కూల్ గేమ్స్ తైక్వాండో పోటీలకు ఇద్దరు క్రీడాకారులు ఎంపికయ్యారని తైక్వాండో కోచ్ నాగిరెడ్డి సత్యనారాయణ బుధవారం తెలిపారు. ఎలమంచిలి సత్య స్పోర్ట్స్ అకాడమీ క్రీడాకారులు నగిరెడ్డి మోహిత్, పోలవరపు సుస్మిత విశాఖ ఆంధ్రా యూనివర్సిటీ ఉన్నత పాఠశాలలో మంగళవారం జరిగిన జిల్లా స్థాయి తైక్వాండో పోటీల్లో ఉషోదయ జూనియర్

కళాశాల నుంచి పాల్గొన్న వీరు బంగారు పతకాలు సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. ఈనెల 6వ తేదీ నుంచి 8వ తేదీ వరకు తిరుపతి శ్రీనివాసా స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జరిగే పోటీల్లో ఉమ్మడి విశాఖ జిల్లా తరపున పాల్గొంటారని కోర్చు సత్యనారాయణ తెలిపారు.

పారిశుద్ధ్య కార్మికులకు ఘన సన్మానం

విశాలాంధ్ర - పాయకరావుపేట: మండలంలోని పలు గ్రామాల్లో ఆయా గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో గ్రామాల్లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు. గ్రామాలలో పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్న సేవలను కొనియాడుతూ శాలువా, పూలదండలు వేసి ఘనంగా సన్మానించారు. మండలంలోని నామవరం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు కురందాసు శివ, పల్లా బాబురావు, గొర్ల బాబ్జి, గొర్ల లక్ష్మీనారాయణ, ఈగల సూర్యనారాయణ, కొరిమి సూర్యారావు, పంచాయతీ కార్యదర్శి మల్లికార్జునచారి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నక్కపల్లి: మండలంలో చినదొడ్డిగొల్లు గ్రామపంచాయతీ పారిశుద్ధ్య సిబ్బందిని స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో దెందుకూరి సీతారామరాజు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గత ఎన్నో సంవత్సరాలుగా విధి నిర్వహణలో బాధ్యతగా పనిచేస్తూ గ్రామాల్లో నిరంతర సేవలు అందిస్తున్న పారిశుద్ధ్య సిబ్బందికి ప్రభుత్వం మంచి గుర్తింపు ఇచ్చిందని వారిని సత్కరించడం ఎంతో గౌరవంతో కూడిందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్, వైస్ ఎంపీపీ వెలగా ఈశ్వరరావు, తోట సత్తిబాబు, పలువురు అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ

విశాలాంధ్ర - నక్కపల్లి: మండలంలోని చిన్నదొడ్డిగల్లు హైస్కూల్లో 1995-96 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గాంధీ విగ్రహం వద్ద గాంధీ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు లక్ష్మీనారాయణ పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ గాంధీజీ ఆశయాలే దేశానికి దిక్సూచి అని, ఆయన చూపిన మార్గంలో మనమంతా నడవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వెలగా ఈశ్వరరావు, గ్రామ సర్పంచ్ బొల్లం చంద్రరావు, ఎంపీటీసీ తోట సత్తిబాబు, మాజీ సర్పంచ్ వెలగా శ్రీను, పూర్వ విద్యార్థులు చందక శ్రీనువాసు, కొమిరెడ్డి రమణ, రౌతు లక్ష్మణరావు, తోట బాబ్జి, దమ్ము అప్పారావు, గారా సూరి శేఖర్ పాల్గొన్నారు.

మంగవరంలో స్వచ్ఛతా హి సేవా

విశాలాంధ్ర - పాయకరావుపేట: మండలంలోని మంగవరం గ్రామంలో స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వంగలపూడి రామారావు, గూటూరు రామ గోవిందు, దేవవరపు రాజేష్ ఖన్నా, కట్టా దొర, దేవవరపు ఆనంద్ కుమార్, కొండబాబు, పెనుముచ్చు నాగేశ్వరరావు, నాగభూషణం, పంచాయతీ కార్యదర్శి జె. నరేష్ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

విశాలాంధ్ర - గొలుగొండ: ప్రతి ఒక్కరు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అప్పుడే ఎటువంటి వ్యాధులు దరి చేరవని ఎంపీపీ గజ్జలపు మణికుమారి, తహశీల్దార్ పి.శ్రీనివాసరావు అన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ 155వ జయంతిని పురస్కరించుకొని గొలుగొండ మండల కేంద్రంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొనేందుకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. దేశానికి పట్టుకొమ్మలు గ్రామాలే అని జాతిపిత ఏనాడో చెప్పారన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓపీఆర్డీ రత్నం, రఘురాం, డిప్యూటీ తహశీల్దార్ వెంకట చైన్లు, రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ సీఎం రమేష్‌ను కలిసిన ఆడారి మంజు



విశాలాంధ్ర -మునగపాక: అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్‌ను టీడీపీ అనకాపల్లి జిల్లా మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఎంపీ సీఎం రమేష్‌ను రైల్వే శాఖ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్‌గా నియమింపబడిన సందర్భంగా ఆడారి మంజు, నర్సీపట్నం జెడ్పీటీసీ రమణమ్మ సీఎం రమేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా కాండ్రేగుల చందు పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర - మునగపాక: జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాండ్రేగుల చందు జన్మదిన వేడుకలు అనకాపల్లి, ఎలమంచిలి నియోజకవర్గాలలో బుధవారం ఘనంగా జరిగాయి. మునగపాకలో చందు యువసేన ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. మహాత్మ గాంధీ జయంతి సందర్భంగా అనకాపల్లి పట్టణంలో గల బెల్లం మార్కెట్ ఆవరణలో కాండ్రేగుల చందు అభిమానులు మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చందు సోదరుడు మోహన్, బొడ్డెడ కిరణ్ తదితరులు మాట్లాడుతూ గాంధీ జయంతి, అలాగే లాల్ బహదూర్ శాస్త్రి జయంతి నాడు చందు జన్మదినం రావడం గొప్ప అదృష్టంగా భావిస్తున్నామన్నారు. కొండకర్ల వద్ద ఇషా ఫౌండేషన్, అనంతరం అభిమానులు భారీ కేక్ ను కట్ చేసి వేడుకల్ని ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో భాను, మళ్ళ వంశీ, పెదపాటి శివ, దాసు, లోకేష్, శ్రీనివాస్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

మహనీయుల జీవిత త్యాగాలు అందరికీ ఆదర్శం

విశాలాంధ్ర - అనకాపల్లి: జిల్లా కేంద్రంలో గల బెల్లం మార్కెట్ వద్ద గాంధీ విగ్రహానికి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, జాయింట్ కలెక్టర్ జాహ్నవి పూల మాలలతో నివాళి అర్పించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి నిరాడంబరంగా జీవించి మనకు స్వేచ్ఛను ఇవ్వడంలో ముఖ్యమైన పాత్రను పోషించారన్నారు. వారి జీవన శైలి అందరికీ ఆదర్శం అని తెలిపారు. పౌరులు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు గ్రామ పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. జాయింట్ కలెక్టర్ జాహ్నవి మాట్లాడుతూ గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి మనకు స్వాతంత్ర్యం

తీసుకురావడంలో ముఖ్య పాత్ర పోషించారని, వారి మార్గదర్శకాలు భారతదేశానికి కాకుండా ప్రపంచానికే ఆదర్శంగా నిలిచాయని కొనియాడారు. తదుపరి జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ స్వచ్ఛత హి సేవ కార్యక్రమాన్ని అనకాపల్లి రైల్వే బ్రిడ్జి మీద, కలెక్టరేట్లో నిర్వహించారు. అలాగే కలెక్టరేట్ సమావేశ మందిరంలో గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి చిత్ర పటాలకు జిల్లా రెవిన్యూ అధికారి దయానిధి, జిల్లా అధికారులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి చిన్ని కృష్ణ, జిల్లా పంచాయతీ అధికారి శిరీష రాణి ఇతర అధికారులు పాల్గొన్నారు.

వి.మాడుగుల: మాడుగులలో బుధవారం మహాత్మగాంధీ 155వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ

పార్కులో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ రమాదేవి మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ కన్న కలలను ఈనాటి యువత ఆదర్శంగా తీసుకొని దేశ భవిష్యత్తును తీర్చిదిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తాళ్లపురెడ్డి వెంకట రాజారామ్, సర్పంచ్ కళావతి, ఎంపీడీఓ గోపాలరావు, ఈవోపీఆర్డీ మీనాకుమారి తదితరులు పాల్గొన్నారు.

ఎలమంచిలి రూరల్: మహాత్మా గాంధీజీ అనుసరించిన అహింస మార్గాన్ని అందరూ ఆచరించాలని ఎలమంచిలి ఎంపీపీ గోవింద్ అన్నారు. బుధవారం ఎలమంచిలి మండల పరిషత్ కార్యాలయంలో

గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని ఆయుధాలు కంటే అహింస అనే ఆయుధాన్ని పట్టుకొని బ్రిటిష్ వారిని భారతదేశంలో నుంచి వెళ్లగొట్టారన్నారు. అహింస మార్గం ఎంచుకున్న వారికి శత్రువులు ఉండరని తెలిపారు. ప్రతి ఒక్కరూ వారి పనులు వారే చేసుకోవాలని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని స్వచ్ఛ భారత్ చాటి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఎర్రయ్య దొర, వైస్ చైర్మన్ బెజవాడ నాగేశ్వరరావు, ఏ.గుప్తా, కౌన్సిలర్లు పిట్టా సత్తిబాబు, రాపేటి సంతోష్, పందురి హరినాథ్, సుంకర మరినేశ్వరరావు, దూది నరసింహమూర్తి, వైసీపీ నాయకులు అంకిరెడ్డి నరసింహారావు, జి.వెంకట్, ఎళ్ల వాసు, దాసరి కుమార్, జోజు బాబు తదితరులు పాల్గొన్నారు.

ఎలమంచిలి మున్సిపాలిటీ ప్రధాన కార్యాలయంలో

ఎలమంచిలి మున్సిపాలిటీ ప్రధాన కార్యాలయంలో గాంధీ జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్

చైర్‌పర్సన్ పిల్లా రమాకుమారి గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అహింస, శాంతియుత మార్గమే ఆయుధంగా సత్యాగ్రహ దీక్షతో మహాత్మ గాంధీజీ దేశానికి స్వాతంత్ర్యాన్ని సాధించారని అన్నారు. గాంధీజీ ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ నడవాలి అన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌ను స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్‌గా తీర్చిదిద్దుదామంటూ మున్సిపల్ సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజు, మున్సిపల్ వైస్ చైర్మన్ బెజవాడ నాగేశ్వరరావు, గుప్తా, మున్సిపల్ కౌన్సిలర్లు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కె.కోటపాడు: మహనీయుల జీవిత త్యాగాలే మనకు ఆదర్శనీయమని, అక్టోబర్ 2న ఇద్దరు మహనీయులు జయంతి జరుపుకోవడం ఎంతో గర్వకారణమని మండల విద్యాశాఖ అధికారి కే.సత్యనారాయణ అన్నారు. స్థానిక అయ్యన్న విద్యాసంస్థల ప్రాంగణంలో బుధవారం జాతిపిత మహాత్మా గాంధీ 155వ జయంతిని, లాల్ బహదూర్ శాస్త్రి 120వ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. గాంధీజీ విగ్రహానికి, లాల్

బహదూర్ శాస్త్రి చిత్రపటానికి ఎంఈఓ 1, 2 కే.సత్యనారాయణ, డివిడి ప్రసాద్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఖాసీంలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అలాగే మండలంలోని పలు విద్యాసంస్థల్లోనూ, గ్రామ సచివాలయాల్లోనూ గాంధీ జయంతిని ఘనంగా జరుపుకున్నారు.

పరవాడ: సింహాద్రి ఎన్టీపీసీలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. సంగమం హాల్‌లో జరిగిన ఈ వేడుకల్లో ప్లాంట్ ఓ అండ్ ఎం జీఎం ఎస్.జే దేవిడ్ తదితరులు గాంధీజీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. జాతిపిత సేవలను కొనియాడారు. అనంతరం స్వచ్ఛత హీ సేవా అనే సందేశాన్ని అందించి ప్రభాత పేరీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్వచ్ఛతాహి సేవలో పాల్గొన్న వారందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ వేడుకలను పురస్కరించుకొని బిబిపిఎస్ పాఠశాల విద్యార్థులు చేసిన భక్తి గీతాలు, గాంధీజీ

వేషధారణతో చేసిన నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సివిజి - 3 సిజిఎం ఆర్ ఆర్ ఫరిదా, సమస్త హెచ్ ఓ డి లు, పాఠశాల ప్రిన్సిపల్, ఉద్యోగులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

నక్కపల్లి: మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఉన్న గాంధీజీ, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, అల్లూరి సీతారామరాజు విగ్రహాలకు ఎంపీడీవో దెందుకూరి సీతారామరాజు ఆధ్వర్యంలో టిడిపి నాయకులు కొప్పిశెట్టి వెంకటేష్, వైసీపీ నాయకులు వీసం రామకృష్ణ, జెడ్పీటీసీ గోసల కాసులమ్మ, వైస్ ఎంపీపీ నానాజీ, వెలగ ఈశ్వరరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సీతారామరాజు

మాట్లాడుతూ గాంధీజీ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని తెలిపారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో శ్రమదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పాయకరావుపేట: జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు పాయకరావుపేట మండలంలో పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ విగ్రహాలకు, చిత్రపటాలకు పూల మాలలు వేశారు.

పాయకరావుపేట పాత పంచాయతీ కార్యాలయం వద్ద ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి టీడీపీ నాయకులు పూల మాలలు వేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు పెదిరెడ్డి చిట్టిబాబు, చింతకాయల రాంబాబు, మలిపెద్ది రమణ, లెక్కల గోవిందు, వల్లా విలియం కేరి, కశింకోట సత్తిబాబు, జూరెడ్డి ప్రసాద్, నాగు, దువ్వ శ్రీనివాస్, చిరుకూరి ప్రేరాజు, దొంగల శ్రీను, రాజాన ఆది, ముంజులూరి దుర్గాప్రసాద్, కట్టా శ్రీను, గంపల చిన రాజు, కుంచే ప్రసాద్, ఇమిలి దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పాన్‌షాప్ లు పై దాడులు

ఒకరు అరెస్ట్ 9క్వార్టర్ బాటిల్స్ స్వాధీనం

విశాలాంధ్ర-రావికమతం : ఎటు వంటి అనుమతులు లేకుండా పాన్ షాప్ లో మద్యం అమ్ముతున్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని అతని వద్ద నుండి 9క్వార్టర్ బాటిల్స్ స్వాధీనం చేసుకున్నట్లుకొత్తకోట ఎస్సై ఎం. శ్రీనివాస్ తెలిపారు.స్థానిక మెయిన్ రోడ్డులో పాన్ షాప్ లో మద్యం అమ్ముతున్నట్లు సమాచారం అందడం సిబ్బందితో వెళ్ళి దాడి చేయగా 9క్వార్టర్ బాటిల్స్ దొరికాయన్నారు.దీనికి సంబంధించి షాప్ యజమాని పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. అనధికారికంగా మద్యం అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై తెలిపారు.

గాంధీజీ కలలు కన్నా స్వరాజ్యానికై యువత ముందుకు రావాలి

ఏవిల్ పురం సర్పంచ్ సుజాత, వాసవి ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు

విశాలాంధ్ర-గొలుగొండ: అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం కృష్ణా దేవి పేట లో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను శ్రీ వాసవి ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏ ఎల్ పేజర్ పంచాయతీపురం సర్పంచ్, అనకాపల్లి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షురాలు లోచల సుజాత గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు అనంతరం సర్పంచ్ సుజాత మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం ప్రాణ త్యాగం చేసిన మహనీయుడు జాతిపిత గాంధీజీ అని కొనియాడారు. బ్రిటీష్ వారి నుండి మనల్ని విముక్తి కల్పించేందుకు ఎందరో త్యాగమూర్తులతో కలిసి పనిచేసి స్వతంత్రం తీసుకొచ్చిన మహనీయుడు గాంధీజీ అని అన్నారు. అదేవిధంగా స్వతంత్ర పోరాటంలో జైలు జీవితం కూడా అనుభవించిన మహోన్నత మైన వ్యక్తి గాంధీజీ అని ఆమె అన్నారు. నేటి యువత రాబోయే కాలంలో దేశ స్వతంత్ర వీరుల యొక్క ఆవశ్యకతను విద్యార్థులకు తెలిసే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆమె కోరారు. ముందుగా ఏ ఎల్ పురం జడ్పీ పాఠశాల ఎన్ సిసి విద్యార్థులతో ఏఎస్ఐ నూకరాజు ఆధ్వర్యంలో మార్చ్ ఫాస్ట్ నిర్వహించారు. అనంతరం సర్పంచ్ సుజాత కార్యదర్శి శ్రీను స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా రోడ్లను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో పదవి విరమణ చేసిన ఉపాధ్యాయులు చింతల అబ్బిరాజులు, ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు

భవానీ భక్తులకు బిక్ష ఏర్పాటు

విశాలాంధ్ర-నక్కపల్లి: మండలంలో స్థానిక టి సుబ్బరామిరెడ్డి కళ్యాణ మండపంలో భవాని భక్తులకు బుధవారం నుండి దసరా వరకు బిక్షన ఏర్పాటు చేస్తున్నట్లు భవాని భక్తులు వీసం రామకృష్ణ తెలిపారు. ఈ అవకాశాన్ని భవాని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని రామకృష్ణ తెలిపారు

ఎంపీ సీఎం రమేష్ కి శుభాకాంక్షలు

విశాలాంధ్ర-రావికమతం : రైల్వే శాఖ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ గా మొదటిసారి అనకాపల్లి విచ్చేసిన ఎంపి సీఎం రమేష్ కు ప్రధాని నరేంద్రమోదీ కి ఏపీ రాష్ట్రానికి ప్రాధాన్యత లభించినందుకు అనకాపల్లి జిల్లా లో కమలాన్ని మరుమూల గ్రామాల్లో వికశించేలా చరిత్ర సృష్టించిన అనకాపల్లి మన ఎంపీ సీఎం రమేష్ కి బుధవారం రాష్ట్ర బిజెపి కౌన్సిల్. సభ్యులు గల్లా రాజేశ్వరరావు పుష్పగుచ్ఛాని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. పబ్లిక్ ఫైనాన్స్ కమిటీ సభ్యుడిగా నియమించినందుకు గాను చోడవరం నియోజకవర్గ బీజేపీ శ్రేణుల తరఫున ధన్యవాదాలు తెలుపుతూ మీరు ఇంకా అనేక ఉన్నతమైన పదవులు అవరోహించాలని ఆశాభావం వ్యక్తం చేశారు

రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు చోద్యం పాఠశాల విద్యార్థి ఎంపిక

విశాలాంధ్ర-గొలుగొండ : ఉమ్మడి జిల్లా అండర్ 17 బాలికల హ్యాండ్ బాగ్ పోటీల్లో చోద్యం పాఠశాల విద్యార్థి పి మౌనిక ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయులు కుడురు నూకరాజు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి శ్రీనివాసరావు పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ పోతల సత్తిబాబు రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థిని మౌనికను అభినందించారు రాష్ట్రస్థాయి పోటీల్లో కూడా ఉత్తమ ప్రథమ కనపర్చి మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని వారి సందర్భంగా ఆకాంక్షించారు అలాగే పాఠశాల ఉపాధ్యాయులు సిహెచ్ వి రమణ వరప్రసాద్ వాసు బోధన బోధ నేతర సిబ్బంది మౌనికను అభినందించారు

చీడికాడలో జాతిపితకు ఘన నివాళి

విశాలాంధ్ర-చీడికాడ : మండలంలోని జి కొత్తపల్లి ఖండివరం వరహాపురం తదితర గ్రామాలలో మహాత్మా గాంధీ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా గాంధీ చిత్రానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం పారిశుద్ధ్య కార్మికులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో సెక్రటరీలు పట్నల గోపి బీరాజు ముత్యాల చంద్రశేఖర్ మాజీ ఎంపీపీ కుచ్చు కళావతి సర్పంచ్ శిరిరెడ్డి లక్ష్మి దొకాల అప్పలనాయుడు బందారు దయాకర్ కొల్లి సూరినాయుడు కొల్లి పైడినాయుడు సర్పంచ్ గొల్లపల్లి చిన్నమ్ములు రాజుబాబు వైస్ ఎంపీపీ తర్సిశెట్టి స్వాతి కొండబాబు తదితరులు పాల్గొన్నారు

ప్రైవేట్ రిటైల్ మద్యం దుకాణాలకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర-చోడవరం : ప్రభుత్వం ప్రకటించిన నూతన మద్యం విధానంలో భాగంగా చోడవరం ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 22 ప్రైవేటు రిటైల్ మద్యం దుకాణాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు స్టేషన్ ఇన్స్పెక్టర్ పాపునాయుడు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. జి.ఓ.నెం 81/2024 ప్రకారం జిల్లా కలెక్టర్ విడుదల చేసిన గెజిట్ ద్వారా చోడవరం మండల పరిధిలో 08, కె.కోటపాడు పరిధిలో 05, దేవరాపల్లి పరిధిలో 04, బుచ్చయ్యపేట పరిధిలో 05 దుకాణాలకు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవచ్చును అన్నారు. దరఖాస్తుదారుడు 21 సం.లు నిండి గుర్తింపు కార్డు కలిగి, రూ. 200,000ల. నాన్ రిఫండెబుల్ సొమ్మును జిల్లా పొహిబిషన్ %c% ఎక్సైజ్, అధికారి లైసెన్సింగ్ అథారిటీ వారి పేరు మీద చలానా తీయాలన్నారు. ఈ నెల 01 నుండి 09 వరకు చోడవరం పరిధిలోని దుకాణాలకు దరఖాస్తులను అన్ని పని వేళల్లో చోడవరం కార్యాలయంలో స్వీకరిస్తున్నామని, ఈ నెల 11 న అనకాపల్లి పాత బస్టాండ్ లో గల ఉప్పల చంద్రశేఖర్ కళ్యాణ మండపంలో ఉదయం 8 గంటలకు నుండి జిల్లా కలెక్టర్ సమక్షంలో లాటరీ తీస్తామన్నారు.

చెత్త పన్ను రద్దు హర్షణీయం

టీడీపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ

విశాలాంధ్ర-మునగపాక: గత వైకాపా ప్రభుత్వంలో అడ్డగోలుగా చెత్త పై పన్ను వేసి జగన్ మోహన్ రెడ్డి ప్రజలను అధిక భారానికి గురి చేశారు. ఆ చెత్త ప్రభుత్వం విధించిన పన్నును చంద్రబాబు ఎన్నికల ముందు హామీ ఇచ్చారు. ఆ రోజు మచిలీపట్నం లో స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమ వేదికగా చెత్త పన్ను రద్దు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించడం హర్షనీయమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయి కృష్ణ అన్నారు. మాటకు కట్టుబడిన నాయకుడు కాబట్టి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజల సమక్షంలో చెత్త పన్ను రద్దు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీ ని ఈ రోజు చెత్త పన్ను రద్దు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నాను. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం ప్రజల కోసమే ఆలోచిస్తుంది ప్రజల కోసమే పనిచేస్తుంది. ప్రజల ఇబ్బందులను అర్థం చేసుకొని వెంటనే స్పందించే వ్యక్తి ముఖ్యమంత్రి అవ్వడం ఆంధ్రప్రదేశ్ ప్రజల అదృష్టం. ప్రజల సమక్షంలో చెత్తపన్ను రద్దు చేస్తున్నట్లు ప్రకటించిన సందర్భంగా ఆనందం వ్యక్తం చేస్తూ ప్రజలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తల తరఫున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు సాయి కృష్ణ తెలిపారు.

కాంట్రాక్ట్ లేబరు సమస్యను 48 గంటల్లో పరిష్కరించకపోతే నిరాహార దీక్ష ...

రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు షర్మిలారెడ్డి

విశాలాంధ్ర-కూర్మన్నపాలెం: స్టీల్‌ప్లాంట్ లో ఇటీవల తొలగించిన 4200 మందిని విధుల్లోకి తక్షణం తీసుకోవాలని లేనియెడల ప్రధాన పరిపాలన భవనం వద్ద ఇదే నిరాహార దీక్షను చేపడతానని రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిలారెడ్డి విశాఖ ఉక్కు యాజమాన్యాన్ని హెచ్చరించారు. కూర్మన్న, పాలెం జంక్షన్ రాస్తారోకో నిర్వహించి అనంతరం మాట్లాడుతూ విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ఆదుకుంటానని హామీ ఇచ్చి ఎన్నికలలో గెలిచిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గత మూడు నెలల కాలంలో స్టీల్ ప్లాంట్ కు చేసిన ఏమిటని ప్రశ్నించారు. గత ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మేము విశాఖపట్నం ఆదుకుంటామని ఉత్తర కుమార్ హామీలను కురిపించిన చంద్రబాబు చంద్రబాబు ఎక్కడున్నారని అన్నారు. గాజువాక ప్రాంత ప్రజలు కూటమి ప్రభుత్వం మీద నమ్మకంతో గాజువాక ఎమ్మెల్యే అని అత్యంత మెజార్టీతో గెలిపించారని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు తక్షణమే చంద్రబాబుని తీసుకొని విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మికులకు భరోసా కల్పించాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ మూడు నెల కాలంలో స్టీల్ ప్లాంట్ అత్యంత దయనీయంగా మారిందని మూసివేసుకు కూడా అందించుకుండా ప్లాంట్ నిలిపివేయంగా చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారని ఈ కుట్రను సాగనే మని ఆమె చెప్పారు. విశాఖ ఉక్కును సైల్ లో విలీనం చేయడం లేదా అందుకు తగ్గ విధంగా ప్రొడక్షన్ ఏర్పాట్లు తక్షణమే చేయాలని డిమాండ్ చేశారు. ఉక్కు నిర్వాసితులకు శాశ్వత ఉపాధి కల్పించడం కోసం కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందని పేర్కొన్నారు. త్వరలో అవసరమైతే కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ గారు విశాఖపట్నం వస్తారని హామీ ఇచ్చారు. విశాఖ స్టీల్ ప్లాంట్ పై త్వరలో జరగబోవు పార్లమెంటు సమావేశాల్లో చర్చించే విధంగా చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పోరాట కమిటీ ప్రతినిధులు డి ఆదినారాయణ, మంత్రి రాజశేఖర్ , జే అయోధ్యరామ్, లక్ష్మరాజు రామా రావు, ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ జిల్లా, రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శాంతిని నెలకొల్పటానికి గాంధీజీ చేసిన కృషి చిరస్మరణీయం

విశాలాంధ్ర-కొమ్మది: కార్పొరేటర్ మొల్లి హేమలత ఆన్నారు. లి మహాత్మాగాంధీ సత్యం, న్యాయం పట్ల విశ్వాసంతో యావత్ ప్రపంచానికి మార్గదర్శిగా నిలిచారని 5వ వార్డ్ కార్పొరేటర్ మొల్లి హేమలత అన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ155 వ జయంతి సందర్భంగా మధురవాడ బొట్టవానిపాలెం లో గల టిడిపి కార్యాలయంలో మరియు సాయిరాం కాలనీలో.... కార్పొరేటర్ మొల్లిహేమలత టిడిపి రాష్ట్ర కార్యదర్శి మొల్లి లక్ష్మణరావు సంయుక్తంగా మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించారు. ఈసం దర్భంగా మొల్లి హేమలత మాట్లాడారు. స్వాతంత్ర సాధన కొరకు అహింస అనే సిద్ధాంతాన్ని నమ్మి బ్రిటిష్ వారిపై అహింస మార్గంలోనే పోరాడారని తెలిపారు. అహింసా మార్గంలో శాంతిని నెలకొల్పటానికి గాంధీ చేసిన కృషి చిరస్మరణీయం నిలిచి పోతుందన్నారు.కులవ్యవస్థ, అంటరానితనం నిర్మూలన, సమానత్వం,సామాజిక న్యాయం వంటి విషయాలలో అలుపెరగని పోరాటం చేసారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో5 వ వార్డ్ టిడిపి అధ్యక్షులు నాగోతి వెంకట సత్యనారాయణ(జపాన్), ప్రధాన కార్యదర్శి ఈగల రవికుమార్,భీమిలి మహిళ అధ్యక్షురాలు బోయి రమాదేవి,యువత అధ్యక్షులు కొండపు రాజు,అవాల నీలయ్య, సరస్వతి, అన్నపూర్ణ, నూకరాజు,మొకర రవి,మోహన్,మదీనా,లక్ష్మణ,జిడిపీ విజయ్, పాపరావు,జగన్నాథం, నారాయణ టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

భారతదేశ అభివృద్ధికి కృషి చేయాలి

విశాలాంధ్ర-కోటవురట్ల: గాంధీజీ అనుసరించిన అహింసా వాదాన్ని ప్రతి ఒక్కరు అనుసరించి భారత దేశ అభివృద్ధికి కృషి చేయాలని మండల ప్రత్యేక అధికారిని ఉదయశ్రీ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో గాంధీజీ జయంతిని ఘనంగా నిర్వహించారు. స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా ప్రజా ప్రతినిధులు అధికారులతో కలిసి మండల పరిషత్ కార్యాలయం నుండి కోటవురట్ల ప్రధాన కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్ స్టాప్ వద్ద ఉన్న గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గాంధీజీ భారతదేశానికి చేసిన సేవలు, ఆయన సూచించిన అహింస మార్గం, సత్యం, సత్ప్రవర్తన వంటి మార్గాలను నేటి తరం అనుసరించి దేశ అభివృద్ధికి కృషి చేయాలని వక్తలంతా ఆకాంక్షించారు. పారిశుద్ధ్య కార్మికులకు సన్మానాలు నిర్వహించారు. వివిధ ప్రభుత్వ పాఠశాలలో పంచాయతీ కార్యాలయాల వద్ద గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాజుపేట ఎంపీ యు పి స్కూల్ లో హెచ్ఎం రావాడ నానిమిమోహన్ ఆధ్వర్యంలో సర్పంచ్ బొద్దేటి వెంకటరమణ ఉపాధ్యాయులు గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో కాశీ విశ్వనాధరావు, మండల తెదేపా అధ్యక్షులు జానకి శ్రీనివాసరావు, ఎంపీడీవో కార్యాలయ పరిపాలన అధికారి చంద్రశేఖర్, ఈవో పి ఆర్ డి భానోజీ రావు, సర్పంచ్ అనిల్ కుమార్, ఎంపీటీసీ సూర్యారావు, పంచాయతీ కార్యదర్శి వెంకట శ్రీనివాసరావు, తెదేపా నాయకులు సుంకర బాబ్జి, యేసు, లోవరాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-మునగపాక: మహాత్మ గాంధీ జయంతి సందర్భంగా స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవనం వద్ద ఉన్న జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా బొద్దేడ ప్రసాద్ మాట్లాడుతూ.. జాతిపిత మహాత్మాగాంధీ అహింసా శాంతియత పోరాటం ద్వారా మన హక్కులను పొందే మార్గాన్ని చూపించి గాంధీజీ కలలుగన్న శుభిక్షమైన భారతదేశ సాధనలో కులమతాలకు అతీతంగా ముందుకు సాగించి,సత్యాగ్రహమే ఆయుధంగా అహింస మార్గంలో పోరాడి కోట్లాది మంది భారతీయులకు స్వేచ్ఛ స్వాతంత్రం అందించిన మహనీయుడికి నివాళులు అర్పిస్తూ యలమంచిలి నియోజకవర్గ ప్రజలకు గాంధీ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఆడారి గణపతి అచ్యుతనాయుడు,ఎంపీటీసీ మద్దాల వీరునాయుడు,మాజీ ఎంపీపీ పెంటకోట అప్పారావు, తిమ్మరాజుపేట గ్రామ ఉప సర్పంచ్ కాండ్రేగుల జగన్,మాజీ పిఏసిఎస్ అధ్యక్షులు కొనపల్లి రామ్మోహనరావు,వైస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆడారి కాశీబాబు,మాజీ ఎంపీటీసీ రాజాన బుజ్జి,మాజీ ఉప సర్పంచ్ మళ్ల కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

జాతరగట్టు శ్రీ దుర్గాలమ్మ ఆలయంలో 3 నుండి దసరా ఉత్సవాలు...

విశాలాంధ్ర-కొమ్మది : విశాఖపట్నం జిల్లా మధురవాడ చంద్రంపాలెం పంచాయితీ జాతర గట్టు శ్రీ పంచముఖ ఆంజనేయ శ్రీషిర్డీ సాయినాథ సహిత శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయంలో దసరా నవరాత్రి మహోత్సవములు తేదీ 03/10/2024 గురువారం నుండి తేదీ 12/10/2024 శనివారం వరకు అత్యంత వైభవంగా జరుపబడునని శ్రీ దుర్గాలమ్మ ఆలయ కమిటీ ఒక ప్రకటనలో తెలిపారు. దసరా నవరాత్రి ఉత్సవాలు తేదీ 03/10/2024 గురువారం అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ముందుగా పల్లకిలో ఊరేగించి అనంతరం అమ్మవారి ఉత్సవ విగ్రహం ఏర్పాటు చేసి అఖండ కలశ స్థాపన జరుగును , ఆ రోజు నుండి శ్రీ దుర్గాలమ్మ అమ్మవారికి ప్రతీ రోజు ఉదయం అమ్మవారికి పంచామృత సుగంధ ద్రవ్యాలతో అభిషేకం, అనంతరం అలంకరణలు ప్రతీ రోజు ఉదయం 9:30 గంటలకు నుండి మధ్యాహ్నం 12:00 వరకు సాయంత్రం 5:30 గంటల నుండి 7:30 గంటలకు కుంకుమ పూజలు మొదలగు పూజ జరుగును, మరో ప్రత్యు సూర్య నమస్కారం, హోమం మొదలగు కార్యములు జరుగును, తేదీ 09/10/2024 బుధవారం మూలా నక్షత్రం అమ్మవారి రోజు సరస్వతి దేవి అలంకారం ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో అన్నసంతర్పణ జరుగును. దసరా ఉత్సవాలు ముగింపు సందర్భంగా తేదీ 14/10/2024 సోమవారం పూర్ణాహుతి, కలశ ఉద్వాసన, అనంతరం శ్రీ దుర్గాలమ్మ అమ్మవారికి కలశ జలాలతో సహస్ర ధార శాంతి అభిషేకం అదే రోజు మధ్యాహ్నం 12:00 గంటల నుండి ఆలయ ప్రాంగణంలో అన్నసంతర్పణ జరుగును, దసరా నవరాత్రి ఉత్సవాలలో పాల్గొను వేలాది మంది భక్తులకు అమ్మవారిని దర్శించేందుకు మరియు పూజా కార్యక్రమాలు నిర్వహణ, భక్తులకు మంచినీళ్ల సరఫరా, ప్రసాదాలు వితరణ వంటి వాటికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నారు. దసరా నవరాత్రి ఉత్సవాల కుంకుమ పూజలలో పాల్గొన దలచిన వారు ముందుగా ఆలయ కమిటీ వారిని గానీ, ఆలయ అర్చకులను గాని గుమాస్తా గారిని సంప్రదించి వారి గోత్ర నామాలు నమోదు చేసుకోవలసినదిగా ,ఆలయ ధర్మకర్త పిళ్లా చంద్ర శేఖర్, ఆలయ కమిటీ అధ్యక్షులు పిళ్లా సూరిబాబు, సెక్రటరీ నాగోతి తాతారావు తెలియజేశారు..

దేవరపు లోవరాజు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో

100 మందికి ఉచిత కాశీ యాత్ర

విశాలాంధ్ర-పాయకరావుపేట: మండలం లోని పాల్తేరు గ్రామంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. ప్రముఖ హైకోర్టు న్యాయవాది దేవరపు రాంబాబు సహకారంతో దివంగత దేవరపు లోవరాజు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సుమారు 100 మంది గ్రామానికి చెందిన భక్తులు, కాశీ పుణ్యక్షేత్రానికి తీర్థయాత్రకు బయలుదేరారు. తాండవ కాశీ క్షేత్రం, తుని కుమ్మరిలోవ తపోవనం, ఆశ్రమ నిర్వాహకులు సచ్చిదానంద సరస్వతి స్వామీజీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రతి ఏటా భక్తులను ఉచితంగా కాశీ తీర్థ యాత్రకు తీసుకు వెళుతున్న దేవరపు రాంబాబు సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాశీ క్షేత్రం యొక్క విశిష్టతను వివరించారు. భక్తిశ్రద్ధలతో కాశీ క్షేత్రానికి వెళ్లాలని సంకల్పించుకుని చేరితే భక్తులు అన్నపూర్ణ విశాలాక్షి సమేత విశ్వనాథుని సంపూర్ణ అనుగ్రహాన్ని పొందగలరని వివరించారు. విశ్వేశ్వరుడు, మాధవుడు, దుండి గణపతి, దండపాణి, భైరవుడు, కాశీ క్షేత్రం, గుహ, గంగా, భవానీ, మణికర్ణిక మొదలగు విశిష్ఠ ప్రదేశాల గురించి భక్తులకు తెలియజేశారు. శ్రీ భవానీ వినాయక ప్రార్థన, విశ్వనాథ ప్రార్థన, అన్నపూర్ణ, విశాలాక్షి మాతల నామస్మరణ చేయించారు. ఆనందకందం, హత పాప బృందం, వారాణసీనాథ మనాథనాథం, శ్రీ విశ్వనాథం శరణం ప్రపద్యే అంటూ భక్తులకు శ్రవణానందం కలిగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్, దేవరపు వెంకటరమణ, దేవరపు కృష్ణార్జున రావు, విశ్వనాధుని వెంకటేష్, దేవరపు గోవింద తదితరులు పాల్గొన్నారు.

శ్రీ ప్రకాష్ లో ప్రారంభమైన సిబిఎస్ఈ క్లస్టర్ -7 కబడ్డీ, వాలీబాల్ ఛాంపియన్ షిప్ పోటీలు

విశాలాంధ్ర-పాయకరావుపేట: స్థానిక శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల నందు సి.బి.ఎస్.ఈ. క్లస్టర్ -7 ఆంధ్రా, తెలంగాణా కబడ్డీ, వాలీబాల్ ఛాంపియన్ షిప్ పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీల నందు రెండు రాష్ట్రాల నుంచి సుమారు 100 కి పైగా పాఠశాలల నుండి 1200 మంది విద్యార్థులు తమ క్రీడా ప్రతిభను ప్రదర్శించడానికి ఇక్కడికి చేరుకున్నారు. ఈ ప్రారంభ కార్యక్రమానికి రిటైర్డ్ కబడ్డీ కోచ్ అఫ్ స్పోర్ట్స్ అథారిటీ అఫ్ ఆంధ్రప్రదేశ్, ప్రో కబడ్డీ అఫిషియల్ పి.వి.ఎస్.వి ప్రసాద్, ప్రో కబడ్డీ అఫిషియల్ వి. మురళీ కుమార్ , నేషనల్ వాలీబాల్ రిఫరీ బి.శ్రీనివాసరావు, వాలీబాల్ అసోసియేషన్ మెంబర్ మోహన్ బాబు తదితరులు హాజరయ్యారు. బాలికలకు అండర్-14,17,19 విభాగాలలో జరుగుతున్న ఈ పోటీల కార్యక్రమాన్ని శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల సంయుక్త కార్యదర్శి సిహెచ్. విజయప్రకాష్, గౌరవ అతిథులు జాతీయ జెండా, సి.బి.ఎస్.ఈ స్పోర్ట్స్ జెండా, శ్రీ ప్రకాష్ జెండాలను ఎగురవేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ పోటీల్లో పాల్గొనడానికి వచ్చిన బాలికలు భవిష్యత్ లో జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులుగా రాణించాలని, తమ ఆట నందు నిత్య సాధన, నేర్పుకునే మెళకువలు వారిని ఆ స్థాయికి తీసుకువెళతాయని తెలిపారు. పోటీల్లో పాల్గొన్న వారంతా విజేతలేనని, గెలుపు ఓటములు సహజమని కానీ పోటీలనందు పాల్గొనాలనే క్రీడాస్ఫూర్తి కలిగిన వారంతా విజేతలేనని, ఈ పోటీలకు పంపిన మీ తల్లిదండ్రులంతా అభినందనీయులని తెలిపారు. అనంతరం రెండు రాష్ట్రాల నుండి పోటీలకు హాజరైన జట్ల కెప్టెన్, సభ్యులను విజయ్ ప్రకాష్, అతిథులు పరిచయం చేసుకుని పోటీలను ప్రారంభించారు. పోటీలకు పరిశీలకులుగా నియమించబడిన ఎల్. వెంకట రమణ, కే. హేమంత్ కుమార్ రావు, వివిధ స్కూల్స్ నుండి వచ్చిన విద్యార్థులను, కోచ్ లు, మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

వన్యప్రాణి సంరక్షణ వారోత్సవాలు

విశాలాంధ్ర-మాడుగుల: చోడవరం రేంజి అటవీశాఖ సిబ్బంది ఆధ్వర్యంలో బుధవారం మాడుగులలో వన్యప్రాణి సంరక్షణ వారోత్సవాలు, అవగాహన సదస్సు నిర్వహించారు. ఫారెస్ట్ రేంజ్ అధికారి పి.రవివర్మ, డిప్యూటీ రేంజ్ అధికారి జి.రాజగోపాలరావు హాజరై మాట్లాడుతూ వన్యప్రాణాలను కాపాడుట, అడవుల సంరక్షణ అందరి బాధ్యత అన్నారు. వన్యప్రాణాలను వేటాడటం, హాని చేయడం నేరమన్నారు.

పరిశుభ్రత జీవితంలో భాగం కావాలి

పారిశుద్ధ్య కార్మికులకు అవార్డులు అందించిన భీమిలి ఎమ్మెల్యే గంటా..

విశాలాంధ్ర-పీఎం పాలెం: : జీవితంలో పరిశుభ్రత ఒక భాగం కావాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. స్వచ్ఛ భారత్ దివస్ సందర్భంగా కాపులుప్పాడ డంపింగ్ యార్డ్ దగ్గర ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పరిసరాల పరిశుభ్రతపై విద్యార్థులకు చిన్నతనం నుంచే అవగాహన కల్పించాలని, పాఠశాలల్లో కనీసం 3 క్లాసులు బోధించేలా చూడాలని సూచించారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుద్ధ్య కార్మికుల సేవలు ప్రశంసనీయమన్నారు. ఆరోగ్యాన్ని సైతం లెక్క చేయకుండా విజయవాడ వరదల్లో వారి చేసిన సేవలను జీవీఎంసీ సిబ్బందిని రియల్ హీరోలుగా అభివర్ణించారు. ప్రధాని మోదీ పుట్టినరోజు నుంచి మహాత్మా గాంధీ జయంతి వరకూ 15 రోజుల పాటు విజయవంతంగా స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాన్ని నిర్వహించిన జీవీఎంసీ సిబ్బందిని అభినందించారు. చెత్త పన్ను వసూలు చేయాలని వైసీపీ ప్రభుత్వం తీసుకున్న చెత్త నిర్ణయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రద్దు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. డంపింగ్ యార్డ్ పరిసరాల్లోని ప్రజలను ఒప్పించి రాష్ట్రంలో మొదటిసారిగా వేస్ట్ టు వెల్త్ ప్రాజెక్టును విశాఖలో ఏర్పాటు చేశామని వివరించారు. జపాన్ వంటి అభివృద్ధి చెందిన దేశాల్లో 60-70 అంతస్తుల భవనాల మధ్య డంపింగ్ యార్డులు ఉన్నప్పటికీ, ఎలాంటి దుర్వాసన రాకుండా జాగ్రత్తలు తీసుకుంటారని పేర్కొన్నారు. విశాఖ డంపింగ్ యార్డులో ఇంకా చెత్త వాసన వస్తోందని, ఈ సమస్యను అధిగమించడానికి అభివృద్ధి చెందిన దేశాలు అనుసరిస్తున్న విధానాన్ని ఇక్కడా అమలు చేయాలని జిందాల్ యాజమాన్యాన్ని కోరారు. డంపింగ్ యార్డు నిర్వహణను కేవలం లాభాపేక్షతో కాకుండా సామాజిక బాధ్యతగా చూడాలన్నారు. కాలుష్యాన్ని తగ్గించడానికి 2 వేల మొక్కలు నాటితే సరిపోదని, ఉష్ణోగ్రతలను తగ్గించాలంటే 2 లక్షల మొక్కలను పెంచాలని చెప్పారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కాలుష్యాన్ని తగ్గించేలా భారీగా చేపట్టిన మొక్కల పెంపకం వల్ల నగరం కంటే అక్కడ 2 నుంచి 3 డిగ్రీల ఉష్ణోగ్రత తక్కువగా ఉంటుందని గుర్తు చేశారు. విశాఖకు వలస వస్తున్న వారిలో 80 శాతం మంది భీమిలి నియోజకవర్గం పరిధిలోనే ఆవాసం ఏర్పాటు చేసుకుంటున్నారని చెప్పారు. మాస్టర్ ప్లాన్ ప్రకారం ముందుకు వెళ్లకపోతే ఈ ప్రాంతం ముంబయిలోని ధారావిలా మారే ప్రమాదముందని హెచ్చరించారు. భీమిలి సమగ్ర అభివృద్ధికి జిల్లా కలెక్టర్ నేతృత్వంలో తొందర్లోనే సమావేశం కానున్నట్లు తెలిపారు. స్వచ్ఛ సర్వేక్షణ్ లో విశాఖ మొదటి స్థానాన్ని సాధించాలన్నారు. అనంతరం పలువురు పారిశుద్ధ్య కార్మికులకు అవార్డులు అందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హరేందిర ప్రసాద్, మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, జోనల్ కమిషనర్ సింహాచలం నాయుడు, ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు, మొల్లి హేమలత, గంటా నూకరాజు, గాడు చిన్ని కుమారి, మొల్లి లక్ష్మణరావు, కండుల నాగరాజు, గోవింద్, అప్పారావు, సోంబాబు, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.